పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ


డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 శుక్రవారం 05-06-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## ఇరాన్ అధినేత మొజ్తబాతో భేటీకి సిద్ధం

- ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌తో భేటీకి సిద్ధమన్న ట్రంప్
- తండ్రి మరణం తర్వాత మొజ్తబా ఖమేనీ బాధ్యతల స్వీకారం
- బాధ్యతలు చేపట్టినా ఇప్పటికీ ప్రజల ముందుకు రాని మొజ్తబా
- దాడుల్లో తీవ్రంగా గాయపడినట్టు వార్తలు
- కాల్పుల విరమణ నేపథ్యంలో తెరవెనుక చర్చల ప్రయత్నాలు



అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీతో భేటీ అయ్యేందుకు తాను ఉన్నానని సంకేతాలిచ్చారు. - మిగతా 2 లో

## రష్యా-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పులు!

- మాస్కోలో జరిగిన సదస్సులో ఇరు దేశాల మధ్య ఒప్పందం
- ఆఫ్ఘనిస్థాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే అవకాశం
- భారత్‌కు సానుకూల పరిణామంగా మారుతుందంటున్న విశ్లేషకులు




అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వంతో రష్యా తన మొట్టమొదటి అధికారిక సైనిక-సాంకేతిక సహకార ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మాస్కోలో జరిగిన అంతర్జాతీయ - మిగతా 2 లో

## సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా

# డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

- తెలంగాణలో పెట్టుబడులు, వాణిజ్యంపై ప్రధానంగా చర్చలు
- ఐటీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో సహకారానికి అంగీకారం
- పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ హామీ




తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా

## తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు



- భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మార్కెట్ విలువ సవరణ
- పెరగనున్న స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు
- శాస్త్రీయ పద్ధతిలో విలువలు సవరించినట్టు తెలిపిన మంత్రి పొంగులేటి
- వాస్తవ ధరలకు అనుగుణంగా మార్పులు చేసినట్టు వెల్లడి

తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లు మరింత భారం కానున్నాయి. - మిగతా 2 లో

## అవును, తెలంగాణ మా జాగీరే

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు గద్దర్ కూతురు కౌంటర్



- తెలంగాణ మీ జాగీరా అన్న పవన్ వ్యాఖ్యలను ఖండించిన వెన్నెల
- తెలంగాణ గడ్డ నిన్న, నేడు, రేపు మా జాగీరేనంటూ కౌంటర్
- తెలంగాణ పోరాటాలతో, ఆత్మబలిదానాలతో వచ్చిందన్న వెన్నెల

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై గద్దర్ కూతురు వెన్నెల తీవ్రంగా స్పందించారు. తెలంగాణ - మిగతా 2 లో

## మమతా బెనర్జీకి భారీ షాక్

విపక్ష నేత ఛాంబర్ తాళాలు రితవ్రతకు అందించిన స్పీకర్!



- బెంగాల్ టీఎంసీలో తారాస్థాయికి చేరిన సంక్షోభం
- ప్రతిపక్ష హోదా తమదేనన్న రెబల్ వర్గం
- 60 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని ప్రకటన
- రితవ్రత బెనర్జీని ప్రతిపక్ష నేతగా స్పీకర్ గుర్తించారని వెల్లడి

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో - మిగతా 2 లో

## రాజ్యసభ సీటును కాంగ్రెస్ కు

# కేటాయించిన సీఎం విజయ్

- తమిళనాడులో ఖాళీగా ఉన్న రాజ్యసభ సీటును కాంగ్రెస్‌కు కేటాయించిన టీవీకే
- కూటమి బంధాన్ని బలోపేతం చేసే దిశగా సీఎం విజయ్ నిర్ణయం
- అన్నాడీఎంకే నేత షణ్ముగం రాజీనామాతో ఖాళీ అయిన స్థానం
- కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రవీణ్ చక్రవర్తి పేరు ప్రముఖంగా ప్రచారం
- జూన్ 18న రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక




తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ, తమ కూటమి భాగస్వామి అయిన కాంగ్రెస్‌కు రాజ్యసభ స్థానాన్ని

## భారత్‌పై అమెరికా మళ్లీ టారిఫ్స్ కేంద్రం స్పందన ఇదే..!



- వెట్టిచాకిరి చేయించి ఉత్పత్తులు తయారుచేయించారని అమెరికా ఆరోపణ
- అందుకుగానూ 12.5 శాతం పన్ను విధించాలని ప్రతిపాదన
- ఇది ఇంకా ఖరారు కాలేదని కేంద్రం ప్రభుత్వం వివరణ
- వాణిజ్య ఒప్పందం దిశగా చర్చలు సాగుతున్నట్లు వెల్లడి

భారత వస్తువులపై అమెరికా మరోసారి అదనపు సుంకాలు విధించనుందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర - మిగతా 2 లో

## అమరావతి స్మార్ట్ సిటీకి భాగస్వామ్యం


రష్యా 'ఎలిమెంట్ గ్రూప్'కు నారా లోకేష్ ఆఫర్



- రష్యా సెమీకండక్టర్ దిగ్గజం ఎలిమెంట్ గ్రూప్‌తో మంత్రి లోకేష్ భేటీ
- విశాఖ, నెల్లూరు, శ్రీసిటీలలో తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- సెమీకండక్టర్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం
- ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన ఎలిమెంట్ గ్రూప్
- అంతర్గత చర్చల అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌ను హై-టెక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ - మిగతా 2 లో

## కేటీఆర్ అలాంటి పొరపాటు వ్యాఖ్యలు చేయరు




- కేటీఆర్ తనపై తప్పుగా మాట్లాడి ఉండరన్న పవన్ కల్యాణ్
- తమ ఇద్దరి మధ్య మంచి సోదర సంబంధం ఉందని వెల్లడి
- మళ్లీ కలిసినప్పుడు సరదాగా మాట్లాడుకుంటామని స్పష్టీకరణ

తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనను ఉద్దేశించి ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేసి ఉండరని ఏపీ డిప్యూటీ - మిగతా 2 లో

## గొడ్డలి పార్టీకి విధ్వంసం

# తప్ప ఏమీ చేతకాదు

- డీఎస్సీ నియామకాలు అత్యంత పారదర్శకంగా జరిగాయని చంద్రబాబు స్పష్టీకరణ
- పేటీఎం బ్యాచ్‌లతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- యోగాంధ్ర కార్యక్రమానికి నిధుల కేటాయింపుపై విమర్శలను తప్పుబట్టిన సీఎం
- ప్రజలకు మంచి చేయడంలో పోటీ పడాలని రాజకీయ పార్టీలకు పిలుపు




ప్రత్యర్థి పార్టీకి విమర్శలు, విధ్వంసం తప్ప మరేమీ చేతకాదని, వారిని గొడ్డలి పార్టీగా అభివర్ణిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతిలో బుధవారం ఏర్పాటు చేసిన

## కేటీఆర్ అలాంటి పొరపాటు వ్యాఖ్యలు చేయరు

మొదటిపేజీ తరువాయి – సీఎం పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. తనకు కేటీఆర్‌తో మంచి సోదరభావ సంబంధం ఉందని, అనేక సందర్భాల్లో ఇద్దరం కలిశామని, తమ మధ్య పరస్పర ఇష్టాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలో మీడియాతో మాట్లాడిన సందర్భంగా, కేటీఆర్ వ్యాఖ్యల గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు పవన్ ఈ విధంగా స్పందించారు. "కేటీఆర్ గారు ఏమన్నారో నేను పూర్తిగా చూడలేదు. కానీ, నాకు తెలిసి ఆయన పొరపాటు మాటలు మాట్లాడరు. బహుశా ఆయన నా పూర్తి వ్యాఖ్యలు చూడలేదేమో. ఆయన ఒక సరైన దృక్పథంతోనే మాట్లాడి ఉంటారని అనుకుంటున్నా. కొన్నిసార్లు విషయాలను చిలికి చిలికి గాలివానలా మారుస్తుంటారు. దీనిపై అంతకుమించి ఏమీ లేదు" అని పవన్ కళ్యాణ్ వివరించారు.విధానపరమైన అంశాల్లో భేదాభిప్రాయాలు ఉండటం సహజమని, అయితే తమ వ్యక్తిగత సంబంధం వేరని ఆయన పేర్కొన్నారు. ఈ వివాదంపై పెద్దగా స్పందించాల్సిన అవసరం లేదని, తామిద్దరం ఎప్పుడైనా కలిసినప్పుడు దీని గురించి సరదాగా మాట్లాడుకుంటామని పవన్ కల్యాణ్ తేలికగా వ్యాఖ్యానించారు.

## గొడ్డలి పార్టీకి విధ్వంసం తప్ప ఏమీ చేతకాదు

మొదటిపేజీ తరువాయి – మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. ఆరోగ్యకరమైన రాజకీయాలు చేయలేని వారిని ప్రజలే బహిష్కరించాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ నియామకాలపై వస్తున్న విమర్శలపై చంద్రబాబు స్పందిస్తూ, "డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీకి టీడీపీ ఒక బ్రాండ్. అధికారంలోకి రాగానే తొలి సంతకంతో పారదర్శకంగా నియామకాలు చేపట్టాం. స్పోర్ట్స్ కోటాపై కనీస అవగాహన లేకుండా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కేటగిరీలు నిర్ణయించి ఉద్యోగాలు ఇచ్చాం" అని వివరించారు. కొందరు తమ పేటీఎం బ్యాచ్‌ల ద్వారా ప్రభుత్వంపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలు ఏ అంశంపైనైనా మాట్లాడే ముందు అధ్యయనం చేయాలని హితవు పలికారు. "యోగాంధ్ర కార్యక్రమం కోసం రూ.10 కోట్లు కేటాయిస్తే దానిపైనా విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏ నిర్మాణాత్మక నిర్ణయం తీసుకున్నా బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన జరిగి 12 ఏళ్లు గడిచిపోయిందని, ఈ సమయంలో ప్రజలకు ఎవరు మంచి చేశారో అందరికీ తెలుసని చంద్రబాబు అన్నారు. అనవసర వివాదాలు సృష్టించడం మానుకుని, ప్రజలకు మేలు చేయడంలో రాజకీయ పార్టీలు పోటీ పడాలని ఆయన సూచించారు.

## సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

మొదటిపేజీ తరువాయి – పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) హైదరాబాద్ కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ కూడా పాల్గొన్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

## తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు

మొదటిపేజీ తరువాయి – రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలను జూన్ 5వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రకటించారు. వాస్తవ మార్కెట్ పరిస్థితులకు, ప్రభుత్వ విలువలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సవరణ కోసం ప్రభుత్వం శాస్త్రీయమైన, పారదర్శకమైన విధానాన్ని అనుసరించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో క్షేత్రస్థాయి అధ్యయనాలు, రిజిస్ట్రేషన్ల డేటా విశ్లేషణ, నిపుణుల కమిటీల సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పారిశ్రామిక వృద్ధి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని డిమాండ్‌ను ఆధారంగా చేసుకుని కొత్త విలువలను నిర్ధారించారు. కొత్త విధానం ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లలోని అన్ని అంతస్తులకు ఒకే రకమైన విలువను వర్తింపజేయనున్నారు. ఇప్పటికే అధిక విలువలు ఉన్నచోట్ల ఎలాంటి పెంపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ సహా కీలక ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, నివాస ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస ధరలను నిర్ణయించారు. ఈ సవరణ ఫలితంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఇది ఆస్తి కొనుగోలుదారులపై, పెట్టుబడిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, ప్రజలపై అనవసర భారం పడకుండా హేతుబద్ధంగానే ఈ మార్పులు చేశామని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## అవును, తెలంగాణ మా జాగీరే

మొదటిపేజీ తరువాయి – ఆవిర్భావ దినోత్సవం రోజున పవన్ మాట్లాడిన మాటలు తెలంగాణ అస్తిత్వాన్ని, తన తండ్రి వారసత్వాన్ని అవమానించేలా ఉన్నాయని ఆమె మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం సోషల్ మీడియాలో ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "పవనన్న, మిమ్మల్ని ఒక నటుడిగా, గద్దరన్న అభిమానిగా తెలంగాణ ప్రజలు గౌరవిస్తారు. కానీ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీరు మాట్లాడిన మాటలను ఒక తెలంగాణ ఆడబిడ్డగా నేను ఖండిస్తున్నాను" అని వెన్నెల స్పష్టం చేశారు. "తెలంగాణ మీ జాగీరా అని అడిగారు. అవును, తెలంగాణ గడ్డ నిన్న మా అయ్యల జాగీరే. ఈరోజు మా జాగీరు. రేపు మా బిడ్డల జాగీరు. ఇది ముమ్మాటికీ మా జాగీరే" అంటూ ఆమె ఘాటుగా బదులిచ్చారు. పైసలు పంచితే, లాబీలు చేస్తే తెలంగాణ రాలేదని, పోరాటాలతో వచ్చిందని అన్నారు. ఎవరినీ బాధపెట్టకుండా, హింసించకుండా, తమకు తాము ప్రాణాలు అర్పించుకుని తెలంగాణ సాధించుకున్నామని అన్నారు. ఇందుకు శ్రీకాంతచారి ఉదాహరణ అని చెప్పారు. పల్లెపల్లెలో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారని అన్నారు. తెలంగాణలో జనసేన పార్టీని విస్తరించి, జీహెచ్‌ఎంసీ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తామని జూన్ 2న హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ ప్రకటించారు. ప్రాంతీయవాదం ఉగ్రవాదం కన్నా ప్రమాదకరమని, తెలంగాణ ఎవరి జాగీరు కాదని అన్నారు. గద్దర్‌కు తాను వాహనం కొనిచ్చి సహాయం చేశానని గుర్తుచేసుకుంటూ, ఏపీలో ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తానని కూడా తెలిపారు.

## రాజ్యసభ సీటును కాంగ్రెస్ కు కేటాయించిన సీఎం విజయ్




మొదటిపేజీ తరువాయి – కేటాయించింది. జూన్ 18న జరగనున్న ఉప ఎన్నికకు సంబంధించి ఖాళీగా ఉన్న ఏకైక రాజ్యసభ సీటును కాంగ్రెస్‌కు ఇస్తున్నట్లు టీవీకే అధినేత, ముఖ్యమంత్రి విజయ్ బుధవారం ప్రకటించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అన్నాడీఎంకే నేత సి.వి. షణ్ముగం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ స్థానం ఖాళీ అయింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచినా, సాధారణ మెజారిటీకి కొద్ది దూరంలో ఆగిపోయింది. దీంతో కాంగ్రెస్, వీసీకే వంటి మిత్రపక్షాల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. డీఎంకేతో పొత్తును వీడి టీవీకేకు మద్దతు పలికిన కాంగ్రెస్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకే విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ డేటా అనలిటిక్స్ విభాగానికి ఛైర్మన్‌గా ఉన్న ప్రవీణ్ చక్రవర్తి పేరు బలంగా వినిపిస్తోంది. ఆయన రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం సీఎం విజయ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ కావడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూర్చింది. టీవీకే, దాని మిత్రపక్షాల ఎమ్మెల్యేల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు లాంఛనప్రాయమే కానుంది. అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ కేటాయింపుతో ప్రభుత్వ స్థిరత్వాన్ని కాపాడుకుంటూనే, కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎగువ సభలో ప్రాతినిధ్యం కల్పించినట్లవుతుంది.

# అమరావతి స్మార్ట్ సిటీకి భాగస్వామ్యం





మొదటిపేజీ తరువాయి – మంత్రి నారా లోకేష్ రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, మాస్కోలో రష్యాకు చెందిన ప్రముఖ సెమీకండక్టర్ల తయారీ సంస్థ 'ఎలిమెంట్ గ్రూప్' ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పలు కీలక ప్రతిపాదనలను వారి ముందుంచారు. ఈ సమావేశంలో ఎలిమెంట్ గ్రూప్ ప్రెసిడెంట్ ఖజోవ్ ఒలెగ్, ఇతర డైరెక్టర్లతో భేటీ అయిన మంత్రి లోకేష్, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తయారీ, డిజైన్ యూనిట్లను స్థాపించాలని ఆహ్వానించారు. భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ రవాణా, బ్యాంకింగ్ వ్యవస్థలకు అవసరమైన ఆర్‌ఎఫ్‌ఐడీ ట్యాగ్‌లు, స్మార్ట్ కార్డ్ మైక్రోచిప్‌ల తయారీ కోసం విశాఖపట్నంలో ఒక ఎలక్ట్రానిక్ కాంపోనెంట్ అసెంబ్లీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, దేశీయంగా పెరుగుతున్న ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), సోలార్ కన్వర్టర్ల మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని నెల్లూరులో సెమీకండక్టర్ పరికరాల తయారీ యూనిట్‌ను స్థాపించాలని ప్రతిపాదించారు. ఇప్పటికే శ్రీసిటీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆటోమోటివ్, అసెంబ్లింగ్ పరిశ్రమలకు రోబోటిక్స్, ఆటోమేషన్ సేవలు అందించేందుకు ఎలిమెంట్ గ్రూప్ తమ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని లోకేష్ సూచించారు. దీనికి తోడు, కమ్యూనికేషన్, ఏరోస్పేస్ రంగాలకు అవసరమైన మాడ్యులర్ కాంపోనెంట్లపై దృష్టి సారిస్తూ వైజాగ్ హై-టెక్ కారిడార్‌లో ఒక మైక్రోఎలక్ట్రానిక్స్ డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంలో భాగంగా హార్డ్‌వేర్, ఐఓటీ మౌలిక సదుపాయాల కల్పనలో భాగస్వాములు కావాలని, ఇందుకు అవసరమైన మైక్రోకంట్రోలర్లు, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సరఫరా చేయాలని కోరారు. మంత్రి లోకేష్ ప్రతిపాదనలపై ఎలిమెంట్ గ్రూప్ ప్రెసిడెంట్ ఖజోవ్ ఒలెగ్ సానుకూలంగా స్పందించారు. భారత్‌లో తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నామని, ఇప్పటికే భారత టెక్ సంస్థలతో కలిసి సెమీకండక్టర్ పంపిణీ నెట్‌వర్క్‌లను నడుపుతున్నట్లు వివరించారు. దక్షిణాసియా మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు. తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో ఈ ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించి, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఎలిమెంట్ గ్రూప్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. మాస్కో కేంద్రంగా 2019లో ఏర్పాటైన ఎలిమెంట్ గ్రూప్, రష్యాలో అగ్రగామి సెమీకండక్టర్ సంస్థగా గుర్తింపు పొందింది. ఈ సంస్థకు 30కి పైగా డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉండగా, 9 వేల మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో సంస్థ సుమారు రూ. 5,090 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ భేటీతో ఏపీకి సెమీకండక్టర్ రంగంలో భారీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## మమతా బెనర్జీకి భారీ షాక్

మొదటిపేజీ తరువాయి – అంతర్గత సంక్షోభం తారాస్థాయికి చేరింది. పార్టీ నుంచి బహిష్కరణకు గురైన నేత రితవ్రత బెనర్జీ, తమ వర్గాన్నే ప్రధాన ప్రతిపక్షంగా స్పీకర్ గుర్తించారని, తనకు ప్రతిపక్ష నేత (ఎల్‌ఓపీ) హోదా కల్పించారని ప్రకటించారు. గత నెల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత టీఎంసీకి ఇది మరో గట్టి ఎదురుదెబ్బగా మారింది. బుధవారం సుమారు 58 నుంచి 60 మంది టీఎంసీ ఎమ్మెల్యేల మద్దతు లేఖలతో రితవ్రత అసెంబ్లీకి చేరుకున్నారు. తమ వర్గానికి ప్రతిపక్ష హోదా కట్టబెట్టాలని కోరుతూ స్పీకర్ రతీంద్రనాథ్ బోస్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తమదే అసలైన, ప్రధాన ప్రతిపక్షమని రితవ్రత స్పష్టం చేశారు. స్పీకర్ తమ ప్రతిపాదనను అంగీకరించి, ప్రతిపక్ష నేత కార్యాలయాన్ని తనకు కేటాయించారని, విపక్షనేత ఛాంబర్ తాళాలు తనకు అప్పగించారని ఆయన తెలిపారు. గత నెలలో జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సాధించడం, సువేందు అధికారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం తెలిసిందే. ఎన్నికల ఫలితాల అనంతరం టీఎంసీలో అసమ్మతి పెరిగింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో జూన్ 1న రితవ్రతతో పాటు మరో ఎమ్మెల్యేను పార్టీ నుంచి బహిష్కరించారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన మూడింట రెండొంతుల కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు తమకు ఉందని టీఎంసీ రెబల్ వర్గం చెబుతోంది. అయితేచ తాము మమతా బెనర్జీకి విధేయులమేనని, ఇది పార్టీలో చీలిక కాదని, 'అసలైన టీఎంసీ'ని తామేనని వారు పేర్కొంటున్నారు. ఈ కీలక పరిణామంపై స్పీకర్ కార్యాలయం నుంచి గానీ, టీఎంసీ అధిష్ఠానం నుంచి గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## ఇరాన్ అధినేత మొజ్తబాతో భేటీకి సిద్ధం

మొదటిపేజీ తరువాయి – పరిస్థితులు అనుకూలిస్తే ఏదో ఒక సమయంలో ఆయన్ను కలవాలనుకుంటున్నానని ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ పేర్కొన్నారు. గత ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో అప్పటి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. తండ్రి మరణానంతరం మొజ్తబా సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటికీ, అప్పటి నుంచి ఆయన బహిరంగంగా కనిపించలేదు. ఆయన ఆరోగ్యం, పాలనా సామర్థ్యంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దాడుల్లో తీవ్రంగా గాయపడినట్టు వార్తలు వచ్చాయి. ం

అయితే, మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, మధ్యవర్తుల ద్వారా, రాతపూర్వకంగా పరిపాలనలో పాల్గొంటున్నారని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మంగళవారం తెలిపారు. ఈ విషయాన్ని ట్రంప్ కూడా ధృవీకరించారు. పాలనాపరమైన నిర్ణయాలకు మొజ్తబా ఆమోదం తెలుపుతున్నారని ఆయన అన్నారు. ఇరు పక్షాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయని ట్రంప్ అభిప్రాయపడ్డారు.


## భారత్‌పై అమెరికా మళ్లీ టారిఫ్స్ కేంద్రం స్పందన ఇదే..!

మొదటిపేజీ తరువాయి – ప్రభుత్వం స్పందించింది. ఈ విషయంపై అగ్రరాజ్యంతో నిరంతరం చర్చిస్తున్నామని, ఈ పన్నుల ప్రతిపాదన ఇంకా ఖరారు కాలేదని స్పష్టం చేసింది. కార్మికులతో వెట్టిచాకిరి చేయించి ఉత్పత్తులు తయారు చేయించారంటూ భారత్‌తో సహా 60 దేశాలపై సెక్షన్ 301 కింద అదనపు సుంకాలు విధించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం ప్రతిపాదించిన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందిస్తూ అమెరికాతో వాణిజ్య ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగుతున్నాయని తెలిపింది. ఈ పన్నుల ప్రతిపాదన ఇంకా ప్రజాభిప్రాయ సేకరణ దశలోనే ఉందని పేర్కొంది. సంబంధిత వర్గాలు 2026 జూన్ 22లోపు తమ విజ్ఞప్తులను సమర్పించవచ్చని, జులై 7 తర్వాతే అమెరికా తుది నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేసింది. ఇప్పటికే సెక్షన్ 232 కింద ఉన్న కొన్ని ఉత్పత్తులకు ఈ కొత్త పన్నుల నుంచి మినహాయింపు లభించింది. అలాగే టెక్స్‌టైల్ రంగానికి అమెరికా ప్రత్యేక వెసులుబాటును ప్రతిపాదించింది. దీని ప్రకారం నిర్దేశిత పరిమాణంలోని దుస్తుల దిగుమతులపై తక్కువ పన్ను రేట్లు విధించే అవకాశం ఉంది. పరస్పర వాణిజ్య ఒప్పందాలు అంగీకరించే దేశాలకు ఈ పన్ను 10 శాతంగా ఉంటుంది. ప్రస్తుతానికి చర్చలు నడుస్తున్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భారత్ వెల్లడించింది.

## రష్యా-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కీలక రక్షణ ఒప్పందం..

మొదటిపేజీ తరువాయి – భద్రతా సదస్సులో ఆఫ్ఘన్ రక్షణ మంత్రి మహ్మద్ యాకూబ్, రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా తాలిబాన్లకు ఆయుధాల సరఫరా, సైనిక సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, శిక్షణ, సంయుక్త ప్రాజెక్టులు చేపట్టే అవకాశం ఉంది. గతంలో తాలిబాన్లను వ్యతిరేకించిన రష్యా, 2025లో తాలిబాన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించిన మొదటి దేశంగా నిలిచింది. ఇప్పుడు ఏకంగా వ్యూహాత్మక భద్రతా భాగస్వామిగా మారడం గమనార్హం. మాస్కోపై జరిగిన 'క్రాకస్ సిటీ హాల్' దాడి తర్వాత ఐసిస్-కె (ఖొఖొ-ఖ) ఉగ్రవాద సంస్థను అణచివేయడం రష్యాకు అత్యంత కీలకంగా మారింది. అలాగే, 2021లో అమెరికా నిష్క్రమణ తర్వాత ఏర్పడిన శూన్యతను భర్తీ చేస్తూ మధ్య ఆసియాలో తన పట్టును నిలుపుకోవాలని రష్యా భావిస్తోంది. ఈ రక్షణ ఒప్పందం పాకిస్థాన్‌కు తీవ్ర కలవరాన్ని కలిగిస్తోంది. ఇటీవలి కాలంలో సరిహద్దు ఘర్షణలు, టీటీపీ (తెహ్రీక్ ఇ తాలిబాన్ పాకిస్థాన్) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ఆశ్రయం కల్పిస్తోందనే పాక్ ఆరోపణల వల్ల తాలిబాన్-పాక్ సంబంధాలు క్షీణించాయి. ఇప్పుడు తాలిబాన్లకు రష్యా ఆయుధాలు అందిస్తే అది ఇస్లామాబాద్‌కు ప్రత్యక్ష భద్రతా సవాలుగా మారుతుంది. ఇది భారత్‌కు సానుకూల పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు చైనా ఇప్పటికే ఆఫ్ఘనిస్థాన్‌లోని లిథియం, రాగి వంటి ఖనిజ వనరులపై కన్నేసి తాలిబాన్లతో సంబంధాలను బలపరుచుకుంటోంది. ఈ రష్యా-తాలిబాన్ ఒప్పందం దక్షిణ, మధ్య ఆసియాలో అధికార సమీకరణాలను పూర్తిగా మార్చబోతోంది.

# కాంగ్రెస్ ద్రోహాల చరిత్ర..కేసీఆర్ త్యాగాల చరిత్ర



'దశాబ్దాల ద్రోహంతో విసిగిపోయిన ప్రజలు..ఎడతెగని ఉద్యమాలతో అలసిపోయిన ప్రాణాలు.స్వరాష్ట్రంలో సంక్షేమం పథకాలతో హాయిగా సేదతీరాయి. తమ కోసం కేసీఆర్ నాయకత్వం ఉన్నదని ధీమాగా బతికాయి'. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష వెనుక సుదీర్ఘమైన చారిత్రక నేపథ్యం ఉన్నది. 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్ర ప్రాంతంతో కలిపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచీ తెలంగాణ ప్రజలు నిరసిస్తూనే ఉన్నారు. 1969 తొలిదశ తెలంగాణ ఉద్యమం హింసామార్గం పట్టటంతో ఆనాటి కాంగ్రెస్ పాలకులు కర్కశంగా అణచివేశారు. పోలీసు కాల్పుల్లో 369 మంది తెలంగాణ బిడ్డలు మరణించారు. అప్పటి నుంచి తెలంగాణ ఆకాంక్ష మాత్రం దశాబ్దాలపాటు అందరిలోనూ రగులుతూనే ఉన్నది. ఈ క్రమంలోనే 2001లో కేసీఆర్ నేతృత్వంలో టీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవించింది. మలిదశ స్వరాష్ట్ర సాధన పోరాటంలో వెయ్యిమందికి పైగా తెలంగాణ బిడ్డలు ప్రాణత్యాగం చేశారు. అయితే, ఈ దఫా ఉద్యమంలో హింసాత్మక చర్యలు జరగొద్దని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. అహింసామార్గంలో, శాంతియుత పంథాలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించి, కచ్చితంగా అమలు చేశారు. అలా టీఆర్‌ఎస్ (ప్రస్తుత బీఆర్‌ఎస్) పుట్టిన తర్వాతనే, కేసీఆర్ గొంతు విప్పినంకనే తెలంగాణ నిటారుగా లేచి నిలబడింది. కరీంనగర్ సభ సాక్షిగా దిక్కులు పిక్కటిల్లేలా సింహగర్జన చేసింది. ఏవీ నా నిధులు, ఏవీ నా నీళ్లు, ఏవీ నా కొలువులు అని బరిగీసి కొట్లాడింది. వివిధ దశల్లో ముందుండి ఉద్యమాన్ని నడిపిన కేసీఆర్...తెలంగాణకు కాంగ్రెస్ అడుగడుగునా చేసిన ద్రోహాలతో విసిగిపోయారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఆమరణ నిరాహార దీక్షనే అస్త్రంగా ఎంచుకున్నారు. 'కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో' ఏదో ఒక్కటే జరగాలని శపథం పూని దీక్షకు కూర్చున్నారు. అయితే 'తెలంగాణ జైత్రయాత్ర లేదా నా శవయాత్ర' అని ధైర్యంగా ప్రకటించిన ఏకైక నాయకుడు కేసీఆర్. ఆమరణ దీక్షతో దిగివచ్చిన కేంద్రం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రకటన చేసింది. అయితే, ఆంధ్రా నాయకులు రాజీనామాలతో బెదిరిస్తే కాంగ్రెస్ మళ్లీ వెనక్కి తగ్గింది. దీంతో మళ్లీ కేసీఆర్ పూనుకొని ప్రొఫెసర్ జయశంకర్‌తో సమాలోచనలు జరిపి, తెలంగాణ పార్టీలన్నింటినీ ఒక్క తాటిమీదికి తెచ్చి కోదండరాం ఆధ్వర్యంలో జేఏసీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కూడా మూడేండ్లు ఉద్యమం నడిపించారు. వంటావార్పు, సాగరహారం, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెలాంటి అస్త్రాలను ప్రయోగించారు. ఆంధ్రా నాయకుల కుట్రలను బద్దలు కొట్టారు. అలా దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు స్వప్నించిన తెలంగాణ రాష్ట్రసాధన కలను సాకారం చేశారు కేసీఆర్. తెలంగాణ ఉద్యమ ఉధృతితో చివరకు కేంద్రం దిగివచ్చింది. దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణను ఏర్పాటు చేసింది. రాష్ట్రం సాధించిన ఉద్యమ నాయకుడే పాలకుడు కావాలని ప్రజలు తీర్పునిచ్చారు. దీంతో ఉద్యమ నాయకుడే పాలనా పగ్గాలు చేపట్టారు. తొమ్మిదిన్నరేండ్లపాటు రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలించారు. సంక్షేమంలో స్వర్ణయుగం సృష్టించారు. సంపదను పెంచి, ప్రజలకు పంచారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రపథాన నిలబెట్టారు. 2014 జూన్ 2న, ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాడే నవ తెలంగాణ నిర్మాణానికి పునాది పడింది. ఆ క్షణం నుంచే కోట్లాది మంది ప్రజల దశాబ్దాల కలలను, ఆకాంక్షలను నిజం చేస్తూ 'సుపరిపాలన' పర్వం మొదలైంది. కేవలం ఎన్నికల మేనిఫెస్టోకే పరిమితం కాకుండా, ప్రజల కష్టాలను కండ్లారా చూసిన కేసీఆర్, మేనిఫెస్టోలో చెప్పినవి చేస్తూనే, చెప్పని ఎన్నో విప్లవాత్మక పథకాలను అమలుచేశారు. ఆసరా పింఛన్లు, రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, కాళేశ్వరం నిర్మాణం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, గ్రామీణ వృత్తులకు చేయూతనిచ్చే గొర్రెల పంపిణీ, చేపల పెంపకం, పాడి రైతులకు పథకాలు చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు 'ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు..ఇలా ప్రతి పథకం వెనుక ఒక మానవీయ కోణం, ప్రతి అడుగులో ప్రజల పురోభివృద్ధిని నింపుకొని, బీఆర్‌ఎస్ పాలన చేసింది. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి.. రెండున్నరేండ్లయినా పూర్తి చేయలేక చేతులెత్తేసింది. 'మార్పు కావాలి-కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల ఆశలను నీరుగార్చుతూ కేవలం ప్రచారానికే పరిమితమైంది. అస్తవ్యస్త నిర్ణయాలతో తెలంగాణ ప్రగతిరథం వెనక్కి పరుగులు పెడుతున్నది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై బీఆర్‌ఎస్ ఎప్పటికప్పుడు పోరాడుతూ ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నది.

# వేంపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహణ



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని వేంపల్లి గ్రామంలో ఎంపీడీవో రమేష్, సర్పంచ్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. వర్షాకాల సూచనలు, స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛమైన త్రాగునీరు, స్వచ్ఛమైన గాలి, జనగణన నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలలో పిల్లల చేరికలు, వంటి అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ అంశాలపై ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ మహేష్ యాదవ్ తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉప సర్పంచ్ సునీత భరత్ రాజ్, కార్యదర్శి లతా, పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా 5వ డివిజన్ వార్డు సభలో పాల్గొన్న మేయర్ మూడ్ గణేష్






**కొత్తగూడెం అర్బన్/పాల్వంచ,జూన్ 04(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** కొత్తగూడెం నగర పాలక సంస్థ 5వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం వార్డ్ సభలో పాల్గొన్న మేయర్ మూడ్ గణేష్. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకి తెలియజేస్తూ, ప్రభుత్వం ఇచ్చే వివిధ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని, ప్రతి యొక్క పేద వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వార్డ్ సమస్యల గురించి సానుకూలంగా స్పందించారు. సైడ్ డ్రైన్స్, సీసీ రోడ్స్, వాటర్ సమస్యలను అన్నింటికీ త్వరలోనే పరిష్కరిస్తానని, కొత్తగూడెం నగర పాలక సంస్థను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ లలిత కుమారి, కార్పొరేటర్ నూకల సరిత, అడిషనల్ కమీషనర్ విజయానంద్, టౌన్ ఎస్ ఐ నాగరాజు, మునిసిపల్ అధికారులు, డివిజన్ ప్రజలు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ముప్కాల్ మండలంలో నూతనంగా ప్రి ప్రైమరీ పాఠశాలలు



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలో గల ఎమ్ పీ పీ ఎస్ నల్లూర్, ఎమ్ పీ యూ పి ఎస్ నాగంపేట్ , ఎమ్ పీ పీ ఎస్ రెంజర్ల, మరియు ఎమ్ పీ పీ ఎస్ ముప్కాల్ ఉర్దూ మీడియం పాఠశాలలు ఈ సంవత్సరం నుండి నూతనంగా ప్రి ప్రైమరీ పాఠశాలలు గా ఎంపిక జరిగిందని మండల విద్యాధికారి ఎమ్ గంగారాం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పాఠశాలలో 4 సంవత్సరాలు నిండిన విద్యార్థులు చదువుకోవటానికి అడ్మిషన్ ప్రారంభం అయినట్టు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తల్లిదండ్రులతో సంప్రదించాలని కోరారు.


## ఖమ్మం జాయింట్ కలెక్టర్ డ డిపిసి కమిటీ చైర్మన్ కలిసిన ఖమ్మం జిల్లా కాంట్రాక్టర్లు జెఎసి నాయకులు



**పోరు తెలంగాణన్యూస్(శివ )-** గురుకులల టెండర్లులలో IT RETURNS ,TRADE LICENCE,FSSAI, EXPERIENCE,PREFERABLE సర్టిఫికెట్ల మినహాయింపుడ కిరాణం గుడ్డు(వస్త్రస్త్ర) టెండర్ల ను ఇూజ లెవల్ లో ఇవ్వాలి గురుకులాల యందు ఉన్న కిరాణం మరియు గుడ్డు(వస్త్రస్త్ర) టెండర్ల నీ కూడా గతంలో జరిగిన ఇూజ విధానంలోనే టెండర్స్ ఇవ్వాలి అదే విధముగా క్యాటరింగ్ కూరగాయలు ఫ్రూట్స్ చికెన్ మటన్ స్వీపింగ్ శానిటేషన్ టెండర్లు గతంలో జరిగిన విధంగానే ఇూజ పద్ధతిలో ఇవ్వడం జరిగినది. కానీ, ఈ టెండర్స్ నియామ నిబంధనలు సామాన్యుల (దీజ ాజ ాు మైనారిటీ) కు టెండర్స్ వచ్చేవిధంగా లేవు. కొత్తగా వచ్చే టెండర్స్ దారులకు కూడా అవకాశం కల్పించాలని అదేవిధంగా IT RETURNS, TRADE, LICENSE, FSSAI, EXPERIENCE, PREFERABLE ఎస్టీ మరియు మైనార్టీ కాంట్రాక్టర్స్ జీూజ కోరడం జరుగుతుంది. కావున మినహాయింపు ఇస్తూ మమల్ని ఆదుకోవాలని గౌరవ ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ గారిని కోరుకుంటున్నాము... ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కాంట్రాక్టుల జెఎసి జిల్లా కన్వీనర్ ఉదయ్, ఖమ్మం జిల్లా నాయకులు చిరంజీవి,శరత్, ప్రసాద్, బాలరాజు,రత్తయ్య నాగరాజు శ్రీనాథ్ భాస్కర్ నాగేంద్రబాబు,గౌపాల రావు,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.... నారపోగు ఉదయ్ జిల్లా కన్వీనర్ తెలంగాణ బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ కాంట్రాక్టర్స్ జెఎసి-ఖమ్మం జిల్లా 9059763022...

# గుండ్లపల్లి లో గ్రామసభ



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓదెల మండలం గుండ్ల పల్లె రైతు వేదికలో గ్రామ సర్పంచ్ పుప్పాల స్వప్న శంకర్ ఆధ్వర్యంలో గురువారం రోజున ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు , అలాగే గూడెం గ్రామాలో గ్రామ సభ నిర్వహించి ప్రజలందరికీ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చవద్దని , వరికంటే మొక్కజొన్న ఎక్కువగా పండించాలని సూచించారు, తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్లో వేయగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి , తాసిల్దార్ ధీరజ్ కుమార్, ఎస్సై దికొండ రమేష్, మండల వ్యవసాయ అధికారి భాస్కర్,ఇరిగేషన్ ఏఈ, ఏ ఈ ఓ, ఉప సర్పంచ్ అనిల్, గ్రామ కార్యదర్శి ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# హరిపురంలో రైల్వే పై ఓవర్ బ్రిడ్జికి కలెక్టర్ సానుకూల స్పందన





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఓదెల తహసీల్దార్ ధీరజ్ కుమార్ ,రామగుండం సౌత్ సెంట్రల్ రైల్వే ఏ డి ఈ ఎన్ సుశాంత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో హరిపురం రైల్వే అండర్ బ్రిడ్జ్ అంశంపై పెద్దపల్లి కలెక్టరేట్‌లో సుమారు ఒక గంట వరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరా,జు యాదవ్ గ్రామ ప్రజల తరఫున వినతిపత్రం సమర్పించారు. హరిపురం గ్రామంలోని రైల్వే క్రాసింగ్ ఎల్ సి నెంబర్33, ఈ వద్ద నిర్మాణంలో ఉన్న అండర్ బ్రిడ్జ్ పనులు 2020 సంవత్సరం నుంచి కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాలేదని వివరించారు. తుమ్మల కుంట, రాళ్ల కుంట, సూరం కుంట చెరువుల నీరు నిల్వ ఉండటం వల్ల అండర్ బ్రిడ్జ్ వద్ద డెడ్ స్టోరేజ్ సమస్య ఏర్పడి ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మార్గాన్ని సుమారు 10 గ్రామాల ప్రజలు వినియోగిస్తున్నారని, 400 ఎకరాల వ్యవసాయ భూములకు రాకపోకలు, ఓదెల మండల కేంద్రానికి,సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లడం, ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రానికి చేరుకోవడం, గ్రామ శ్మశాన వాటికకు వెళ్లడం వంటి అవసరాలకు ఈ రహదారి అత్యంత కీలకమని వివరించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఆర్‌ఓబి ఫ్లైఓవర్ మంజూరు చేయాలని, ప్రస్తుత రైల్వే గేటును యథావిధిగా కొనసాగించాలని, అలాగే ఓదెలకు వెళ్లే ఆర్‌డబీ రహదారిని పునర్నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, రెవెన్యూ , ఇరిగేషన్ శాఖల నివేదికల ప్రకారం ఆ ప్రాంతం అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుకూలంగా లేదని పేర్కొన్నారు. అందువల్ల హరిపురం గ్రామంలో అండర్ బ్రిడ్జ్‌కు బదులుగా ఫ్లైఓవర్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలించి చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే అధికారులు కూడా ఫ్లైఓవర్ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించి అంగీకారం తెలిపారు. గ్రామ ప్రజల తరఫున జిల్లా కలెక్టర్ కి, రెవెన్యూ, ఇరిగేషన్ , రైల్వే శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవెల్లి విజయపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ మాటూరి మహేందర్, పెద్దపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, తుమ్మల లక్ష్మయ్య, తుమ్మల చంద్రయ్య, కాసారపు ఐలయ్య తదితరులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోసం రెండేళ్ల నిరీక్షణ అధికారుల నిర్లక్ష్యానికి గుండ్లమడుగు బలి!

### చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న గ్రామ ప్రజలు






**కొత్తగూడెం అర్బన్/పాల్వంచ,జూన్ 04(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచ మండలం ఉలవనూరు-లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గుండ్లమడుగు గ్రామ ప్రజలకు విద్యుత్ సౌకర్యం ఇప్పటికీ అందని ద్రాక్షగానే మారింది. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా, నేటికీ విద్యుత్ కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొనడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. గ్రామానికి విద్యుత్ కనెక్షన్ కల్పిస్తామని చెప్పిన విద్యుత్ శాఖ అధికారులు సుమారు రూ.6 వేల చలానా వసూలు చేసినప్పటికీ, రెండేళ్లు గడిచినా ఒక్క కరెంటు పోల్ కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో “డబ్బులు తీసుకోవడానికే వేగం... పని చేయడంలో మాత్రం జాప్యమేనా?” అంటూ గ్రామస్థులు మండిపడుతున్నారు. విద్యుత్ అధికారులు మాత్రం అటవీ శాఖ నిరభ్యంతర ధృవీకరణ పత్రం (ఎన్ ఓ సీ) లేకపోవడమే కారణమని చేతులు దులుపుకుంటుండగా, అటవీ శాఖ అధికారులు కూడా ఫైళ్లను ముందుకు కదపకపోవడంతో గ్రామ ప్రజలు రెండు శాఖల మధ్య నలిగిపోతున్నారు. రెండు సంవత్సరాలుగా ఫారెస్ట్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎన్ ఓ సీ మంజూరు కాకపోవడం అధికార యంత్రాంగం పనితీరుపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను రెండుసార్లు తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రజల ప్రాథమిక అవసరమైన విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడంలో అధికారులు ఎందుకు విఫలమయ్యారు? గ్రామస్థుల ఇబ్బందులను పట్టించుకునే నాథుడు లేడా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని విద్యుత్, అటవీ శాఖల మధ్య సమన్వయం సాధించి గుండ్లమడుగు గ్రామ ప్రజలకు విద్యుత్ వెలుగులు అందించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అధికారుల నిర్లక్ష్యానికి గిరిజన, గ్రామీణ ప్రజలే బలవుతారనే విమర్శలు మరింత బలపడే అవకాశం ఉంది.

# బదిలీల పరంపర కొనసాగుతున్నది

### నెక్కొండ మండలంలో పలువురు అధికారుల బాధ్యతల స్వీకరణ

**పోరు తెలంగాణ నెక్కొండ జూన్ 4:** రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీల ప్రక్రియను వేగవంతం చేసిన నేపథ్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో కూడా అధికారుల మార్పులు చోటు చేసుకుంటున్నాయి నెక్కొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ (పీఆర్ ఏఈ)గా విధులు నిర్వహిస్తున్న రాజ్‌కుమార్ బదిలీపై నర్సంపేటకు వెళ్లారు. ఆయన స్థానంలో కమలాపూర్ మండలం నుంచి బదిలీపై వచ్చిన ఆర్. మధు నెక్కొండలో పీఆర్ ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలో అభివృద్ధి పనుల అమలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తానని ఆర్. మధు తెలిపారు. అదేవిధంగా మండల (ఎంపీవో)గా శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. గతంలో నెక్కొండలో సేవలందించిన ఆయన అనంతరం దుగ్గొండి మండలానికి బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం తిరిగి నెక్కొండకు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించడం విశేషంగా మారింది. ఇంతకుముందు ఎంపీవోగా పనిచేసిన అధికారిని ఖమ్మం జిల్లాకు డిప్యూటేషన్ పై వెళ్లడంతో నెక్కొండ ఎంపీవో పదవి ఖాళీ అయింది. ఈ ఖాళీని భర్తీ చేస్తూ జిల్లా ఉన్నతాధికారులు శ్రీధర్ ను నియమించారు. ఆయన రాకతో మండల పరిపాలనా వ్యవహారాలు మరింత వేగవంతం అవుతాయని అధికారులు, ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న బదిలీల పరంపరలో భాగంగా నెక్కొండ మండలంలో చోటుచేసుకున్న ఈ మార్పులు స్థానిక పరిపాలనకు కొత్త ఊపునిస్తాయని భావిస్తున్నారు.

# ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్











**దోమకొండ-జూన్ 04.(పోరు తెలంగాణ న్యూస్:) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 532 గ్రామపంచాయతీలలో విడతల వారీగా ప్రత్యేక గ్రామసభలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు జూన్ 4, 6, 8, 10 తేదీలలో గ్రామసభలు నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా గురువారం జిల్లాలోని 136 గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దోమకొండ మండలంలోని గొట్టుముక్కుల గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరై గ్రామస్థులతో సమావేశమయ్యారు. గ్రామ సర్పంచ్ నత్తి సంజీవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్--2026ను గ్రామపంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ , ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని ప్రజలకు సూచించారు. గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (SIR-2026), పంటల మార్పిడి, బడిబాట కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకొని ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారుఅర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ గ్రామ సభలో ఎఫ్డిఓ , డీపీవో, హార్టికల్చర్, డి ఎల్ పి ఓ , సర్పంచ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. గ్రామసభ జయజయ హే తెలంగాణ గీతం తో ప్రారంభించారు.

# రైతాంగానికి సకాలంలో విత్తనాలు, ఎరువులను అందించాలి!

### నకిలీ విత్తనాలను, పురుగుమందులను అమ్మే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి!

### అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యూ కె ఎస్ ) డిమాండ్.




**కొత్తగూడెం అర్బన్/పాల్వంచ,జూన్ 04(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** అఖిల భారత ఐక్య రైతు సంఘం పాల్వంచ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సి పి ఐ (ఎం ఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ.. రోజురోజుకు వ్యవసాయానికి సంబంధించిన ఉత్పాదకాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ముఖ్యంగా యూరియా, డి ఏ పి ,కాంప్లెక్స్ ధరలను విపరీతంగా పెంచినారు. మరో వైపున మార్కెట్లో యూరియా అందుబాటులో ఉండటం లేదు. కానీ ,ప్రభుత్వం కనీస మద్దతు ధరలను పెరుగుతున్న పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం చేయడం లేదు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2026 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు వరికి రూ 72/- లు,మొక్కజొన్న 10/- రూ. లు ,పెసర 12/- రూ. లు టన్ను చెరుకు కు 100 రూపాయలు ఇలా నామమాత్రంగా ప్రకటిస్తూ నిర్ణయం చేసింది. వ్యవసాయ రంగ సంక్షోభానికి ప్రత్యక్షంగా కేంద్ర ప్రభుత్వం కారణంగా ఉన్నది. ఇండో - అమెరికా అసమాన ఒప్పందం వలన దేశంలో వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతింటుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక ,కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తుంది తెలిపారు ఇప్పటికైనా అధికారం లోకి రాక ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం నాయకులు రాయబారావు వెంకటేశ్వర్లు,టీ యూ సీ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026






**పోరు తెలంగాణ సత్తుపల్లి ఆర్సి:-** "వాతావరణ చర్య (Climate Action) భూమి పంపుతున్న సంకేతాలకు మన స్పందన" ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటాము. 2026 సంవత్సరానికి ప్రధాన అంశం "వాతావరణ చర్య" (Climate Action). భూమి మనకు స్పష్టమైన సంకేతాలు పంపుతోంది పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అసాధారణ వర్షాలు, తీవ్రమైన కరువులు, తుఫానులు, అడవి అగ్నిప్రమాదాలు, కరుగుతున్న హిమనదాలు. ఈ సంకేతాలను గమనించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం మనకు గుర్తు చేస్తోంది. మన భూమి ఒక అద్భుతమైన జీవవ్యవస్థ. గాలి, నీరు, నేల, అడవులు, జంతువులు, పక్షులు, మనుషులు అన్నీ పరస్పరం అనుసంధానమై ఉన్నాయి. ప్రకృతిలో ఒక చిన్న మార్పు జరిగినా దాని ప్రభావం మొత్తం జీవవ్యవస్థపై పడుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా అధిక ఇంధన వినియోగం, అడవుల నరికివేత, కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, వనరుల అధిక వినియోగం కారణంగా వాతావరణ మార్పులు వేగంగా జరుగుతున్నాయి. వాతావరణ మార్పు అనేది కేవలం శాస్త్రవేత్తల సమస్య కాదు. ఇది రైతు పొలంలో దిగుబడిని ప్రభావితం చేస్తుంది. ఇది నగరాల్లో తాగునీటి కొరతను పెంచుతుంది. ఇది విద్యార్థుల భవిష్యత్తును, ప్రజల ఆరోగ్యాన్ని, జీవనోపాధులను ప్రభావితం చేస్తుంది. అందుకే వాతావరణ చర్య అనేది ప్రతి పౌరుడి బాధ్యతగా మారింది. ఈ సందర్భంగా యువత, విద్యార్థులు ముఖ్యమైన పాత్ర పోషించవచ్చు. ప్రతి విద్యార్థి సంవత్సరానికి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే లక్షలాది చెట్లు పెరుగుతాయి. పాఠశాలలు, కళాశాలలు గ్రీన్ క్యాంపస్‌లుగా మారవచ్చు. నీటి వృథాను తగ్గించడం, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం, సైకిల్ లేదా ప్రజా రవాణాను ఉపయోగించడం, ప్లాస్టిక్‌కు బదులుగా వస్త్ర సంచులను ఉపయోగించడం వంటి చిన్న చర్యలు పెద్ద మార్పులకు దారితీస్తాయి. "ఒక వ్యక్తి ఏమి చేయగలడు?" అనే ప్రశ్నకు ప్రకృతి గొప్ప సమాధానం చెబుతుంది. ఒక విత్తనం మహావృక్షంగా మారుతుంది. ఒక చినుకు సముద్రంలో భాగమవుతుంది. అలాగే ఒక మంచి పర్యావరణ చర్య సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. ఇంట్లో చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేయడం, వర్షపు నీటి సంరక్షణ చేపట్టడం, పక్షులకు నీటి పాత్రలు ఏర్పాటు చేయడం వంటి పనులు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయి. భారతీయ సంస్కృతిలో ప్రకృతిని దైవ స్వరూపంగా భావించారు. నదులను తల్లులుగా, వృక్షాలను దేవతలుగా, భూమిని భూమాతగా ఆరాధించారు. ఈ విలువలను ఆధునిక విజ్ఞానంతో కలిపి ముందుకు తీసుకెళ్లాల్సిన సమయం ఇది. అభివృద్ధి అవసరం, కానీ అది ప్రకృతిని నాశనం చేసే విధంగా కాకుండా సుస్థిరంగా ఉండాలి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది -- "భూమి సంకేతాలు పంపుతోంది; ఇప్పుడు మన స్పందన చూపాల్సిన సమయం వచ్చింది." వాతావరణ మార్పులను తగ్గించడానికి ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలి. భూమిని రక్షించడం అంటే మన భవిష్యత్తును రక్షించడం. మనందరం ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒక సంకల్పం చేద్దాం: "ప్రకృతిని ప్రేమిద్దాం, వనరులను సంరక్షిద్దాం, వాతావరణ చర్యలో భాగస్వాములమవుదాం." నేటి మన చర్యలే రేపటి తరాలకు పచ్చని, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భూమిని అందిస్తాయి. ఇదే ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 యొక్క సారాంశం, ఇదే మన అందరి బాధ్యత.

# ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

## అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి.

**మహేశ్వరం, జూన్ 4, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి పేర్కొన్నారు. గురువారం మహేశ్వరం గ్రామ పంచాయతీ వద్ద ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాలుగు, ఆరు, ఎనిమిది, పది తేదీలలో నాలుగు విడతలుగా వివిధ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమిస్తూ గ్రామసభలను నిర్వహించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గురువారం మహేశ్వరం మండలంలో ఎనిమిది గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వాటర్ ట్యాంకులను శుభ్రపరచడం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. తడి, పొడి శానిటరీ, ప్రత్యేక వ్యర్ధాలను వేరువేరుగా సేకరించి నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపునకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకుని ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేసి గ్రామ పంచాయతీకి అందించాలని సూచించారు. గ్రామ పంచాయతీలో ఒకటే ట్రాక్టర్ ఉండటం వల్ల చిత్త సేకరణలో జాప్యం కలుగుతుందని సర్పంచ్ మునగపాటి నవీన్ అడిషనల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ఆమె ప్రభుత్వం ద్వారా నూతన వాహనాలను మంజూరు చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుభాషిని, ఏసీపీ జానకి రెడ్డి, ఎంపీడీవో ఎన్. శారదమ్మ, తాసిల్దార్ చిన్నఅప్పలనాయుడు, ఎంపీఓ రవీందర్ రెడ్డి, సిఐ రాఘవేందర్ రెడ్డి, సిడిపిఓ శాంతశ్రీ, ఉపసర్పంచ్ జోరల రమేష్, శివగంగా దేవాలయం చైర్మన్ అల్లె కుమార్, నాయకులు వత్తుల రఘుపతి, వనంపల్లి శ్రావణ్, బంగారు గల్ల లాజర్, సుభాష్, అల్లే బిక్షపతి, శ్రీహరి, హాజీ బాబా, సురేష్, యాదగిరి, కృష్ణ యాదవ్, మహేష్ పంచాయతీ కార్యదర్శి సుజాత ,ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






# ప్రజల ఆశీర్వాదమే నా బలం, చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవలోనే ఉంటా!




మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు




**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ,జూన్ 04(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** రాజకీయాలకు అతీతంగా, తన పుట్టిన గడ్డైన పాతపాల్వంచలో మాజీ మంత్రి, ప్రజానాయకుడు వనమా వెంకటేశ్వరరావు -- వనమా పద్మావతి పాతపాల్వంచ ప్రజలు, అభిమానులు, పాతతరం నాయకులు, స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదమే నా బలం. నా జీవితం ఒక తెరిచిన పుస్తకం. ప్రజల ఆదరణ, అభిమానుల అండదండలతోనే అంచెలంచెలుగా రాజకీయంగా ఎదిగాను. పాతపాల్వంచ గ్రామంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన నేను, గ్రామ సర్పంచ్‌గా ప్రజాసేవను ప్రారంభించి, మున్సిపల్ చైర్మన్‌గా, ఆర్టీసీ చైర్మన్‌గా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసే అవకాశం ప్రజల వల్లే దక్కింది అని అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గం నాకు కన్నతల్లి లాంటిది. ఈ ప్రాంత ప్రజలు, రైతులు, కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో ఉద్యమాలు చేశాను. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేశాను. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాను. ప్రజలు మెచ్చే విధంగా పాలన అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేశాను అని పేర్కొన్నారు. పాతపాల్వంచ మట్టి నుంచి ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగిందని, తన జీవితంలో సంపాదించుకున్న అతిపెద్ద ఆస్తి ప్రజల ప్రేమాభిమానాలేనని వనమా అన్నారు. నా చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవలోనే కొనసాగుతాను. ప్రజల కోసం పనిచేయడమే నా జీవిత లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభిమానులు వనమా ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవలో ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. వనమా దంపతులతో కలిసి పాత జ్ఞాపకాలను పంచుకుంటూ భావోద్వేగ క్షణాలను ఆస్వాదించారు. పుట్టిన ఊరి ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వనమా దంపతులను ఘనంగా సత్కరించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో హరి సత్యనారాయణ,శేషం రాజు, జాన్మియా,గంధమల రాజయ్య,ముత్యాల వీరభద్రం,పరిటాల విష్ణుమూర్తి,దేవదానం,అల్లం వెంకట్రామయ్య,మాజీ ఎమ్మెల్యే పిచ్చయ్య గారి మనవరాలు జయమ్మ,చాంద్ పాషా, ఎస్ కె ఖాసిం, ముత్యాల రమణమూర్తి,కార్పొరేటర్లు బత్తుల మధుచంద్, జీవీఆర్, గుణచరిత్,పాత పాల్వంచ ప్రజలు,ముత్యాల ప్రవీణ్, బత్తుల నాగరాజు,కిలారి సుజాత, డాక్టర్ మస్తాన్,వాటర్ ప్లాంట్ గౌస్, పిల్లల గంగాధర్,బొందిలి శేషగిరి, యాదయ్య, ఏనుగుల శ్రీను,మిరియాల అలివేలు జూపెల్లి దుర్గాప్రసాద్,కంచర్ల రామారావు, వాసుమల్ల గౌతమ్,అల్లి సాయికిరణ్, ప్రణయ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ మండలంలో ప్రత్యేక గ్రామసభలు







**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** జైపూర్ మండలంకాన్కూర్, మిట్టపల్లి, ముదిగుంట, నర్వ మరియు వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్వచ్ఛ గావ్ సురక్షిత్ జల్ ప్రోగ్రాం షెడ్యూల్ ప్రకారము ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి ఈ కింది అంశాల గురించి చర్చించడం జరిగింది. ఓటర్ లిస్టు స్పెషల్ రివిజనల్ లో భాగంగా 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు పేరు చేర్పించుకోవాలని, అలాగే చనిపోయిన వాళ్ళ పేర్లను డిలీట్ చేయాలని అలాగే అడ్రస్,పేరు తప్పులు ఉంటే వాటిని బిఎల్ఓ సహకారంతో సరిచేసుకోవాలనేసి తెలియజేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను పెంచాలనేసి అలాగే అమ్మ పేరు మీద ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలియజేయడం జరిగింది. ఆ తర్వాత ఘనపదార్థాల నిర్వహణలో భాగంగా ఇంట్లో ప్రతి ఒక్కరూ నాలుగు నాలుగు రకాల చెత్త డబ్బాలను ఉపయోగించాలని తడి చెత్త పొడి చెత్త సానిటరీ, స్పెషల్ కేర్ వేస్ట్ ఇలా నాలుగు చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకొని చెత్తను ఇంటి వద్దనే సెగ్రికేషన్ చేసుకొని గ్రామపంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని బ్యాన్ చేయాలని నీటిని సంరక్షించడంలో భాగంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని చెరువులను పూడిక తీయాలని తెలియజేయడం జరిగింది. అలాగే చెత్తను కాల్చిన వారిపైన, రోడ్లపై వేసిన వారిపైన ఫైన్ కూడా విధించడం జరుగుతుంది అనేసి తెలియజేయడం జరిగింది. నకిలీ విత్తనాలను ఉపయోగించకూడదని సబ్సిడీ ద్వారా విత్తనాలను బుక్ చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. డ్రగ్స్ ను గ్రామపంచాయతీలో నిషేధించాలనేసి తెలియజేయడం జరిగింది రోడ్ సేఫ్టీ లో భాగంగా బైక్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదనేసి తెలియజేయడం జరిగింది. అలాగే వరదలు తుఫాన్లు వస్తే వాటికి భయపడకుండా ముందస్తు చర్యలను ఏర్పాటు చేసుకోవాలనేది తెలియజేయడం జరిగింది. ఈరోజు కార్యక్రమంలో భాగంగా సుప్రీంకోర్టు ఆదేశాలను తెలుపుతూ ఘనపదార్థాల వ్యర్థాల నిర్వహణ గురించి ప్రజలకు గ్రామ సభలో అవగాహన కలిపించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. తదనంతరము గ్రామంలో ర్యాలీ తీయడం జరిగినది. ఇట్టి గ్రామసభల యందు డి ఎల్ పి ఓ ధర్మారాణి,సీఐ నవీన్ కుమార్ , ఎంపీవో శ్రీపతి బాపు రావు , డి ఈ ఆర్డబ్ల్యూఎస్ విద్యాసాగర్ , జైపూర్ ఎస్సై భూమయ్య , సర్పంచులు కొయ్యడ సాగరిక, కామెర మనోహర్, ఆకుల రవికుమార్, ఆగిడి స్రవంతి, జాడి లక్ష్మి, ఉప సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శులు బి శ్రావణ్ కుమార్, బి సాయికిరణ్, పి సురేష్, ఏ రమాదేవి, డి తిరుమల మరియు ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఎస్ ఎచ్ జి గ్రూప్ మెంబర్స్, గ్రామ ప్రజలు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సైబర్ మోసాల నివారణలో

# "గోల్డెన్ అవర్" అత్యంత కీలకం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పి. దుర్గ భవాని, జర్నలిస్టు



**హైద్రాబాద్ జూన్ 4:పోరు తెలంగాణ ప్రతినిధి :** ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ జర్నలిస్ట్, సామాజిక సేవకురాలు పి. దుర్గ భవాని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే స్పందించడం ద్వారా నష్టాన్ని తగ్గించుకోవచ్చని ఆమె తెలిపారు. సైబర్ నేరాల్లో మొదటి గంటను లి"గోల్డెన్ అవర్"లిగా పరిగణిస్తారని, ఈ సమయంలో బాధితులు వెంటనే ఫిర్యాదు చేస్తే మోసపోయిన డబ్బును నిలిపివేయడం లేదా తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని, అలాగే డబ్ల్యూ .డబ్ల్యు.డబ్ల్యూ సైబర్ క్రైమ్.గవ్.ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా సంబంధిత బ్యాంకుకు సమాచారం అందించి ఖాతా భద్రత కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అపరిచిత లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని, సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్‌ల ద్వారా వచ్చే అనుమానాస్పద సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రజల అవగాహన, అప్రమత్తత ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, "అవగాహనే రక్షణ అప్రమత్తతే ఆయుధం" అని పి. దుర్గ భవాని అన్నారు.

# నేత్రదాత కొట్టే రాజవీరమ్మ



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండల కేంద్రానికి చెందిన కొట్టే రాజవీరమ్మ ఆనా ఆరోగ్యంతో మరణించగా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు మెరుగు భీష్మాచారీ నేత్రదానంపై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో వాసన్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలో సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించారు. ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించిన భర్త కొట్టే భీమయ్య గారు కూతురు బోలు గుడ్డు విజయలక్ష్మి ఓదెల ప్రతినిధులు మెరుగు సారంగం జీడి నవీన్ నేత్రదాతకు నివాళులర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపారు సమాజ హితం కాంక్షిస్తూ నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు అభినందనలు ధన్యవాదాలు తెలిపినారు

# బస్సాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని బస్సాపూర్ గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ప్రధాన ఉపాధ్యాయులు నరసయ్య కోరారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో ఫ్రీ ప్రైమరి తరగతులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి,తిరుపతి, అంగన్వాడి సిబ్బంది వసంత, పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

## గ్రామ సభ ప్రత్యేక అధికారి ఏపీఎం సంతోష్ కుమార్.




**మహేశ్వరం, జూన్ 4, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని పెద్దమ్మ తండా గ్రామసభ ప్రత్యేక అధికారి ఏపీఎం సంతోష్ కుమార్ తెలిపారు. గురువారం పెద్దమ్మ తండాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభను గ్రామ సర్పంచ్ నేనావత్ రవి నాయక్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తలను వేరు చేసి గ్రామ పంచాయతీకి అందించాలని సూచించారు. వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకర్లను శుభ్రపరచాలని అన్నారు. సీజనల్ వ్యాధులు దరిచేరకుండా చూసుకోవాలని తెలిపారు. పరిశుభ్రతను పాటించడం వల్ల అంటువ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపునకు కృషి చేయాలని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలతో పాటు ఆయిల్ ఫామ్ వంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్దికల్లో ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభ





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా.** భీమారం మండలం లోని మద్దికల్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సభలో వర్షాకాల సూచనలు, స్వచ్ఛ గ్రామం, తాగునీరు, జనగణన, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలపై కీలక తీర్మానాలు చేశారు. ఈ అంశాలపై ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ పోతెం సమ్మయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి గణేష్, డిటి అంజమ్మ, పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## బడి బాట పాఠశాల ప్రగతి కరపత్రం విడుదల

మండల విద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండలం కనగర్తి గ్రామ దాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సంబంధించిన కర పత్రాన్ని ఓదెలు మండల విద్యాధికారి రమేష్ కనగర్తి పాలక వర్గం కలిసి విడుదల చేసారు ప్రభూత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన విద్య వారోత్సవాల్లో భాగంగా బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అందులో భాగంగా పాఠశాల ప్రగతిని విషదపరిచ్చే కరపత్రాన్ని ప్రజలకు అందిస్తూ పాఠశాల లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాట్లు ఎం ఈ ఓ ప్రకటనలో తెలిపారు.

## అమ్మ పేరు పై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి జీవవైవిద్యాన్ని కాపాడాలి

సర్పంచ్ బోళ్ళ యాదలక్ష్మి శివకుమార్







**పోరు తెలంగాణ నెక్కొండ జూన్ 4 తెలంగాణ :** రాష్ట్ర జీవవైవిద్య మండలి ఆధ్వర్యంలో. నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామపంచాయతీ లో జీవ వైవిద్య కమిటీ సభ్యులతో గ్రామ సర్పంచ్ బోళ్ల యాదలక్ష్మి శివకుమార్ సమక్షంలో అమ్మ పేరుపై మొక్కలు నాటే కార్యక్రమాన్ని భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోది పిలుపుమేరకు మొక్కలు నాటడం జరిగింది....తెలంగాణ జీవవైవిద్య మండలి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ ఏ లక్ష్మీ, గుండ్రపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎర్రబెల్లి శ్యామ్ మరియు వార్డు సభ్యులు సూత్రపు సుధాకర్ జీవవైవిద్య కమిటీ సభ్యులు ఇటిక్యాల సంజీవయ్య, నల్లగొండ సాంబరాజు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## కొత్తపల్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ






**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భీమారం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గం తిరుపతి గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఘన వ్యర్థాల నిర్వహణ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్), మాదకద్రవ్యాల నిర్మూలన వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భీమారం ఎస్ఐ రాజేందర్, ఆర్ ఐ రజిత, ఉప సర్పంచ్ దుర్గం జనార్ధన్, వార్డు సభ్యులు కలగూర రమేష్ , సూరమ్మ, లింగాల సంపత్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ ఆరిఫా, ఆశా లక్ష్మి, స్వరూప, లు, నాయకులు ఆకుదారి శంకర్, లింగాల మహేందర్, భోగి రవీందర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దాంపూర్ లో స్వచ్ఛ గ్రామ్ సురక్షిత్ జలవాయు కార్యక్రమం నిర్వహణ







**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** భీమారం మండలం దాంపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ గ్రామ్ -- సురక్షిత్ జలవాయు అవగాహన కార్యక్రమాలు, "ఏక్ పెడ్ మా కే నామ్" మొక్కల నాటకం మరియు గ్రామ పరిశుభ్రత కార్యక్రమా లు గ్రామలో చేయాడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిఆర్ఎఈ రాజకుమార్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, చెగొండ ఓదెలు గ్రామ యువత పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య






**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,జూన్ 4, 2026:** ప్రజల కోసమే ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక సభలలో భాగంగా గురువారం చెన్నూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన వార్డు సభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మండల పంచాయతీ అధికారి అజ్మత్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మండలంలోని అక్కపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఘన వ్యర్థాల నిర్వహణపై గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని, ఇంటి వద్దనే వ్యర్థాలను పొడి, తడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన గ్రామ వాతావరణాన్ని నెలకొల్పవచ్చని వివరించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, పునర్వినియోగం, కంపోస్టింగ్ విధానాలపై సూచనలు చేశారు. "స్వచ్ఛ గ్రామ్ -- సురక్షిత జలవాయు" కార్యక్రమం లక్ష్యాలు, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు కోసం గ్రామస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. "జల సంరక్షణ -- మన సంరక్షణ"కార్యక్రమం కింద నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల సంరక్షణ, నీటి వినియోగంలో పొదుపు చర్యల ప్రాముఖ్యత, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలు, పట్టణాలు వర్షాకాల సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి సారించాలని, కాలువల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలతో పాటు పంటల వైవిధ్యీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, నీటి లభ్యత, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, లభించే ప్రయోజనాలు వివరించి అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన -- ప్రజా ప్రణాళిక వారాంత కార్యక్రమాల లక్ష్యాలు, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ప్రణాళికాబద్ధ అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. చల్లాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన పరిసరాలలో నిర్మించవలసిన భూగర్భ మరుగుదొడ్ల పనులకు సంబంధించి మార్కింగ్‌లు పూర్తి చేయించి పనులు ప్రారంభించి పనులను వేగవంతం చేయాలని సర్పంచ్, సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 6, 8 వార్డుల ప్రత్యేక వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్, సి.ఐ., వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వృథాను నివారించడం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత, ఓటరు జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏఈఓలు, పోలీసు శాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు





జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా, జూన్ 4, 2026:** ప్రజల కోసమే ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక సభలలో భాగంగా గురువారం చెన్నూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన వార్డు సభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మండల పంచాయతీ అధికారి అజ్మత్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మండలంలోని అక్కపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఘన వ్యర్థాల నిర్వహణపై గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని, ఇంటి వద్దనే వ్యర్థాలను పొడి, తడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన గ్రామ వాతావరణాన్ని నెలకొల్పవచ్చని వివరించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, పునర్వినియోగం, కంపోస్టింగ్ విధానాలపై సూచనలు చేశారు. "స్వచ్ఛ గ్రామ్ -- సురక్షిత జలవాయు" కార్యక్రమం లక్ష్యాలు, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు కోసం గ్రామస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. "జల సంరక్షణ -- మన సంరక్షణ"కార్యక్రమం కింద నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల సంరక్షణ, నీటి వినియోగంలో పొదుపు చర్యల ప్రాముఖ్యత, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలు, పట్టణాలు వర్షాకాల సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి సారించాలని, కాలువల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలతో పాటు పంటల వైవిధ్యీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, నీటి లభ్యత, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, లభించే ప్రయోజనాలు వివరించి అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన -- ప్రజా ప్రణాళిక వారాంత కార్యక్రమాల లక్ష్యాలు, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ప్రణాళికాబద్ధ అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. చల్లాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన పరిసరాలలో నిర్మించవలసిన భూగర్భ మరుగుదొడ్ల పనులకు సంబంధించి మార్కింగ్‌లు పూర్తి చేయించి పనులు ప్రారంభించి పనులను వేగవంతం చేయాలని సర్పంచ్, సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 6, 8 వార్డుల ప్రత్యేక వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్, సి.ఐ., వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వృథాను నివారించడం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత, ఓటరు జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏఈఓలు, పోలీసు శాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,జూన్ 4, 2026:** ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రభుత్వం చేపట్టిన గ్రామ/డివిజన్/వార్డు సభలలో భాగంగా గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి తిరుపతి, సర్పంచ్ రామ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో ప్రత్యేక సభలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈసారి వర్షం తక్కువగా ఉన్నందున తదనుగుణంగా సాగు చేయగల పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని, ఆ దిశగా వ్యవసాయ, విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీకి సంబంధించి యాప్ లో నమోదు చేయబడిన రైతులు, పంట, సాగు వివరాలకు అనుగుణంగా విడతల వారీగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. ఒకే రకమైన పంట సాగు చేయడం వలన భూసారం తగ్గుతుందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, నానో యూరియా, డి ఎ పి, ప్రభుత్వం చేవీకరించబడిన విత్తనాలను మాత్రమే రైతులు వినియోగించాలని తెలిపారు. భూమి రకాన్ని బట్టి దాదాపు పత్తి పంట ఎకరానికి 14 నుండి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, రైతులకు మద్దతు ధర అందించడం జరుగుతుందని తెలిపారు. చిన్న, సన్న కారు రైతులు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటల సాగుపై దృష్టి సారించాలని, పంట సాగుకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధి పొందాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదని, ఇలాగే కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతిరోజు తడి, పొడి చెత్తను సేకరించాలని, ఉపయోగపడే వ్యర్థాల ద్వారా కంపోస్టు చేసి రైతులకు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం, జనగణన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సమగ్ర సవరణ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జన గణన ప్రక్రియలో వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరం వార్షిక ఫలితాలలో దాదాపు 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు కార్యాచరణతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వైద్యం, విద్య, మహిళా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల తహసీల్దార్ల దృష్టికి తీసుకురావచ్చని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సమ్మర్‌లో చిన్నారుల రక్షణకు ఏం చేస్తున్నారు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు ఇవే



ఎండలు క్రమంగా ఊపందుకుంటున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం మనందరిపై ఉన్నప్పటికీ ముఖ్యంగా చిన్న పిల్లలపై ఇది చాలా తీవ్రంగా ఉంటుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే మొటిమలు రావడమే కాకుండా చర్మం కందిపోయే ప్రమాదం ఉంది. మన చిన్నారిని ఎండల తాకిడి నుండి ఎలా కాపాడుకోవాలో చూద్దాం.

**పాటించాల్సిన నియమాలు**

వేసవిలో పిల్లలను శుభ్రంగా ఉంచడం మొదటి ప్రాధాన్యత కావాలి. ఇందుకోసం ప్రతిరోజూ స్నానం చేయించడం తప్పనిసరి. ఇలా చేయడం వల్ల వారు ఉత్సాహంగా ఉండటమే కాకుండా వారికి మంచి రిఫ్రెష్ మెంట్ లభిస్తుంది. ప్రతిరోజూ సబ్బు లేదా షాంపూ వాడాల్సిన అవసరం ఉండదు. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

పిల్లలకు వేసే దుస్తుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో బిగుతుగా ఉండే దుస్తులు అస్సలు వేయకూడదు. వేసవిలో పిల్లలకు తగినంత నీరు లేదా ద్రవ పదార్థాలు అందేలా చూడాలి. మీ చిన్నారి ఆరోగ్యం పట్ల మీరు తీసుకునే శ్రద్ధ వారి భవిష్యత్తుకు పునాది అని గుర్తించాలి.

## బరువు తగ్గాలని ప్లాన్ చేస్తున్నారా
# 7 డే ప్లాన్‌తో వండర్‌ఫుల్ ఛేంజ్



శరీర బరువును అదుపులో ఉంచుకోవడం అనేది నేటి కాలంలో ఒక పెద్ద సవాలుగా మారింది. చాలా మంది గంటల తరబడి శ్రమించి వ్యాయామాలు చేస్తేనే ఫలితం ఉంటుందని భావిస్తుంటారు. అయితే మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం మీద ఎనభై శాతం ఆధారపడి ఉంటుంది. మనం రోజూ తినే పదార్థాలు మన శరీర జీవక్రియను మరియు శక్తిని ప్రభావితం చేస్తాయి. ఓ ఫిట్?నెస్? ఇన్?ఫ్లూయన్సర్? మాత్రం కేవలం తన ఇంటి భోజనాన్ని క్రమబద్ధీకరించుకోవడం ద్వారా ఇరవై కిలోల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచారు. వెయిట్ లాస్ ప్రణాళికలో కేవలం ఆకలిని చంపుకోవడం కాకుండా శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలు అందేలా జాగ్రత్తలు తీసుకున్నారు. సరైన సమయంలో సరైన మోతాదులో ఆహారం తీసుకోవడం వల్ల శరీరం లోపల పేరుకుపోయిన కొవ్వు కరగడానికి అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో మొదటి రెండు రోజులు శరీరాన్ని కొత్త ఆహారపు అలవాట్లకు అలవాటు చేయడం మీద దృష్టి పెట్టారు.మొదటి మూడు రోజులు తొలి రోజు ఉదయం అల్పాహారంగా కూరగాయలతో కూడిన అటుకుల ఉప్మా తీసుకోవాలి. మధ్యాహ్నం సమయంలో సొరకాయ కూరతో పాటు పెసర పప్పు మరియు జొన్న రొట్టెలు తీసుకోవడం మంచిది. రాత్రి వేళల్లో తేలికగా అరిగే గోధుమ రవ్వ ఉప్మా, పెరుగు తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. రెండవ రోజు శనగపిండితో తయారు చేసిన అట్టు మరియు పుదీనా పచ్చడి తీసుకోవాలి. మధ్యాహ్నం కూరగాయల అన్నం మరియు పెరుగు పచ్చడి తీసుకోవచ్చు. మూడవ రోజు అల్పాహారంగా ఓట్స్ తో చేసిన జావ తీసుకోవాలి. మధ్యాహ్నం రెండు రొట్టెలు మరియు పప్పు కూర తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత బలం లభిస్తుంది. ముఖ్యంగా ఈ సమయంలో మధ్య మధ్యలో ఆకలి వేసినప్పుడు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరం తేమను కోల్పోకుండా ఉంటుంది. పండ్ల రసాల కంటే నేరుగా పండ్లను తీసుకోవడం వల్ల పీచు పదార్థం అధికంగా అందుతుంది. దీనివల్ల కడుపు నిండుగా అనిపించి అనవసరమైన పదార్థాల మీదకు మనసు వెళ్లకుండా ఉంటుంది. ఈ మూడు రోజులు శరీరం లోపల శుద్ధి ప్రక్రియ మొదలవుతుంది. తర్వాతి నాలుగు రోజులు నాల్గవ రోజు ఉదయం కూరగాయలతో చేసిన ఉప్మా మరియు పచ్చడి తీసుకోవాలి. మధ్యాహ్నం కిచిడీ మరియు బీట్రూట్ ముక్కలు తీసుకోవడం వల్ల రక్తహీనత వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఐదవ రోజు పెసరపప్పుతో చేసిన అట్టు తీసుకోవాలి. మధ్యాహ్నం బెండకాయ కూర మరియు పెరుగు తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన కాల్షియం లభిస్తుంది. ఆరవ రోజు అల్పాహారంగా ఇడ్లీ మరియు కొబ్బరి పచ్చడి తీసుకోవాలి. మధ్యాహ్నం తక్కువ నూనెతో చేసిన రాజ్మా కూర మరియు అన్నం తీసుకోవచ్చు. ఏడవ రోజు ఇంటి వద్ద తయారు చేసిన కూరగాయల రొట్టె మరియు మధ్యాహ్నం మెంతి ఆకు కూర తీసుకోవాలి. చివరి రోజు రాత్రి సమయంలో పనీర్ ముక్కలు మరియు సూప్ తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. ఈ ఏడు రోజులు కేవలం భోజనం మీద మాత్రమే కాకుండా మధ్యలో తీసుకునే చిరుతిండి మీద కూడా దృష్టి పెట్టాలి. వేయించిన శనగలు లేదా బాదం పప్పులు తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలకు దూరంగా ఉండాలి. బరువు తగ్గడం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని గుర్తించాలి. మన ఇంటి వంటలతోనే ఆరోగ్యంగా బరువు తగ్గే అవకాశం ఉన్నప్పుడు కృత్రిమ పద్ధతులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు. ఈ ప్రణాళికను క్రమం తప్పకుండా పాటిస్తే ఫలితాలు స్పష్టంగా కనిపిస్తాయి.

## లైఫ్‌కు తగ్గట్టుగా డైట్ ఛేంజ్ చేసుకోండి
# భారం అనిపించకుండానే వెయిట్ లాస్



బరువు తగ్గడం అనేది చాలామంది దృష్టిలో ఒక పెద్ద ప్రహసనం. కఠినమైన ఆహార నియమాలు, గంటల తరబడి జిమ్‌లో కష్టపడటం వంటివి చేస్తేనే ఫలితం ఉంటుందని భావిస్తారు. కానీ సోషల్ మీడియాలో 'కోచ్ కెవ్'గా ప్రసిద్ధి చెందిన ఫిట్‌నెస్ నిపుణుడు ఒక భిన్నమైన విషయాన్ని చెబుతున్నారు. ఇప్పటివరకు 900 మందికి పైగా క్లయింట్లు 20 నుండి 100 పౌండ్ల బరువు తగ్గడానికి ఆయన సహాయపడ్డారు. కోచ్? కెవ్? చెప్పే అతి ముఖ్యమైన సూత్రం ఏమిటంటే.. "డైట్ కోసం మీ జీవితాన్ని మార్చుకోకండి, మీ జీవితానికి అనుగుణంగా డైట్‌ను మలచుకోండి". సాధారణ నియమాలను పాటిస్తే 40 ఏళ్ల వయసులో ఉన్న వ్యక్తి కూడా 50 ఏళ్లకు చేరుకునే సరికి ఎంతో ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటాడు. ఇది కేవలం బరువు తగ్గడం కోసం మాత్రమే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం అవసరమైన మార్పు. ఆ సుస్థిరమైన 4-స్టెప్ ప్లాన్ విశేషాలు ఇప్పుడు చూద్దాం. పోషణ, శిక్షణ బరువు తగ్గడంలో ఆహారం అత్యంత కీలకమైన అంశం. కోచ్ కెవ్ ప్రకారం, మీ ప్రస్తుత దినచర్యను మార్చుకోకుండానే ఆహార ఎంపికలను మెరుగుపరచుకోవాలి. మీరు ఖర్చు చేసే క్యాలరీల కంటే 500 క్యాలరీలు తక్కువగా తీసుకోవాలి. అలాగే శరీర బరువులో ప్రతి పౌండ్‌కు 0.8 గ్రాముల ప్రోటీన్ అందేలా చూసుకోవాలి. ప్రతిరోజూ కొత్త వంటకాల కోసం వెతకకుండా, మీకు నచ్చిన 5 నుండి 10 ఆరోగ్యకరమైన వంటకాలను పదే పదే మార్చి తీసుకోవడం వల్ల గందరగోళం తగ్గుతుంది. ఇక వ్యాయామం విషయానికి వస్తే, వారానికి 3 నుండి 4 సార్లు, రోజుకు 45 నుండి 60 నిమిషాల పాటు వెయిట్ లిఫ్టింగ్ చేయడం వల్ల కండరాలు దృఢంగా మారి కొవ్వు త్వరగా కరుగుతుంది. శారీరక శ్రమ, నిద్ర శరీర బరువును బట్టి వారానికి 1 నుండి 3 పౌండ్ల బరువు తగ్గడం ఆరోగ్యకరం. దీనికోసం రోజూ కనీసం 10 వేల అడుగులు నడవాలి. రోజువారీ నడక వల్ల సుమారు 400 నుండి 500 క్యాలరీలు అదనంగా ఖర్చవుతాయి, ఇది వారానికి ఒక పౌండ్ కొవ్వు తగ్గడానికి సమానం. వారానికి రెండు లేదా మూడు సార్లు 20 నుండి 40 నిమిషాల పాటు సాధారణ కార్డియో వ్యాయామాలు చేయాలి. వీటన్నింటితో పాటు నిద్ర చాలా ముఖ్యం. రోజుకు 7 నుండి 8 గంటల నిద్ర లేకపోతే ఆకలిని ప్రేరేపించే హార్మోన్లు పెరిగి, జంక్ ఫుడ్ తినాలనే కోరిక కలుగుతుంది. పడుకునే ముందు స్క్రీన్ చూడటం మానేసి, చల్లని మరియు చీకటి గదిలో నిద్రపోవడం వల్ల మెటబాలిజం మెరుగుపడుతుంది.

## మీకూ ఉన్నట్లుండి ఊపిరి బిగపట్టి.. ఉక్కిరిబిక్కిరి
# అవుతుందా ఇలా ఎందుకు జరుగుతుందంటే



కొన్ని సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తుంది. ఇలా ఎందుకు జరుగుతుందో చాలా మందికి అర్థం కాదు. పైగా దీనిని సాధారణ విషయంగా పరిగణించి నిర్లక్ష్యం వహిస్తుంటారు. ఇలాంటి శ్వాస సంబంధిత సమస్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువగా అంచనా వేయకూడదు. ఎందుకంటే. నేటి కాలంలో శ్వాసకోశ సంబంధిత ఆరోగ్య సమస్యలు చాలా మందిని వెంటాడుతున్నాయి. కానీ దీని గురించి శ్రద్ధ తీసుకునే వారికంటే నిర్లక్ష్యం చేసే వారే ఎక్కువ. ఇలాంటి సమస్యలకు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోవడం చాలా ప్రమాదకరం. అది శరీరం పలు తీవ్ర సమస్యలకు సంకేతం కావచ్చు. కాబట్టి శ్వాసకోశ సంబంధిత సమస్యలకు కారణమేమిటి? దీని లక్షణాలు ఏమిటి? ఈ రకమైన సమస్య బారిన పడే ప్రమాదం ఎవరికి ఎక్కువగా ఉంది? అనే విషయాలు ఇక్కడ తెలుసుకుందాం. శ్వాస ఆడకపోవడానికి కారణాలు అధిక శారీరక శ్రమ, శరీర బలహీనత, అధిక బరువు, మానసిక ఒత్తిడి, ఆందోళన వంటివి శ్వాస సమస్యలకు కారణం కావచ్చు. దుమ్ము, కాలుష్యం, వాతావరణ మార్పులు, అలెర్జీ సమస్యలు కూడా శ్వాసను ప్రభావితం చేస్తాయి. ఏయే వ్యాధులకు ఇది సంకేతం నిరంతరాయంగా ఆయాసం రావడం అనేది ఆస్తమా, బ్రాంకైటిస్, ఇతర ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల లక్షణం. అంతేకాకుండా గుండె వైఫల్యం, రక్తనాళాలలో అడ్డంకులు వంటి గుండె సంబంధిత సమస్యలు కూడా ఆయాసానికి కారణం కావచ్చు. రక్తహీనత ఉన్నవారి శరీరానికి తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల ఆయాసం వచ్చే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో థైరాయిడ్ అసమతుల్యతలు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు కూడా దీనికి కారణం కావచ్చు. ఒకవేళ ఆయాసంతో పాటు ఛాతీ నొప్పి, తల తిరగడం, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## ఇలా చేస్తే దుమ్ము పట్టిన మీ
# సీలింగ్ ఫ్యాన్ చిటికెలో తళతళలాడుతుంది



ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ శుభ్రం చేయడం ఓ పెద్ద టాస్క్. గంటల తరబడి రుద్ది శుభ్రం చేయడానికి గృహిణులు ఆపసోపాలు పడుతుంటారు. గాలిలోని తేమ, ధూళి కణాలు కలిసి ఫ్యాన్ రెక్కలపై నల్లటి జిగురు పొరను ఏర్పరుస్తాయి. ఈ మురికి ఫ్యాన్ వేగాన్ని తగ్గిస్తుంది. గాలి కూడా వేడెక్కడం మొదలవుతుంది. మీ ఇంటిని మురికి చేయకుండా, ఏమాత్రం సమయం తీసుకోకుండా ఫ్యాన్‌ను సులువుగా చిటికెలో శుభ్రం చేయవచ్చు. అదెలాగో ఇక్కడ తెలుసుకుందాం. గాలిలోని తేమ, ధూళి కణాలు కలిసి ఫ్యాన్ రెక్కలపై నల్లటి జిగురు పొరను ఏర్పరుస్తాయి. ఈ మురికి ఫ్యాన్ వేగాన్ని తగ్గించి, గాలి వేడెక్కేలా చేస్తుంది. అందువల్ల క్రమం తప్పకుండా సీలింగ్ ఫ్యాన్ శుభ్రపరచడం చాలా ముఖ్యం. పాత దిండు కవరును తీసుకుని నిచ్చెన లేదా స్టూల్ ఎక్కి ఫ్యాన్ రెక్కలలో ఒకదాని లోపల పెట్టాలి. రెక్క కవరు లోపల ఉంటుంది.

## ఎండల్లో చల్లగా ఉంటుందని కూల్‌డ్రింక్స్
# తాగేస్తున్నారా ఈ మ్యాటర్ తెలుసుకోకపోతే బాడీ షెడ్డుకే




వేసవిలో ఉపశమనం కోసం తాగే శీతల పానీయాలు ఆరోగ్యానికి హానికరం. అధిక సుక్రోజ్, హానికర రసాయనాల వల్ల ఊబకాయం, మధుమేహం, దంత సమస్యలు, ఫ్యాటీ లివర్ వంటి రోగాలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు వంటి సహజ పానీయాలు ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎండలు దంచికొడుతున్నాయి.. భానుడి భగభగలు, ఉక్కపోత, వేసవితాపంతో జనం అల్లాడుతున్నారు. ఎండ నుంచి ఉపశమనం పొందడానికి చాలామంది శీతల పానీయాలను ఆశ్రయిస్తుంటారు. దీంతో కూల్ డ్రింక్స్‌కు భారీగా డిమాండ్ ఏర్పడుతుంది. అయితే, ఈ పానీయాలు తాత్కాలికంగా చల్లదనాన్ని, ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, వాటిలో ఉండే అధిక సుక్రోజ్ దీర్ఘకాలికంగా అనేక అనారోగ్య సమస్యలకు పెరిగినట్లు అనిపించినా, అది చక్కెర వల్ల కలిగే తాత్కాలిక ప్రభావం మాత్రమే.. క్రమంగా శరీరం వీటికి అలవాటుపడిపోతుంది. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఎవరికైనా శీతల పానీయాలను క్రమం తప్పకుండా సేవించడం మంచిది కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. శీతల పానీయాల్లోని ఆమ్లాలు పంటి ఎనామిల్‌ను బలహీనపరుస్తాయి. దీనివల్ల పంటి నొప్పి, సున్నితత్వం, క్యావిటీస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అదనంగా, పానీయాల్లోని రంగులు దంతాలపై మరకలను ఏర్పరుస్తాయి. పోషకాహార విలువలు చాలా తక్కువగా ఉండే ఈ డ్రింక్స్‌లో నీళ్లు, చక్కెర, కృత్రిమ రుచులు తప్ప విటమిన్లు, మినరల్స్ వంటివి దాదాపు ఉండవు. వీటిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో అవసరమైన పోషకాలు లోపించి, బలహీనత, అలసట వంటి సమస్యలు తలెత్తుతాయి. సుక్రోజ్ అనేది దారితీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కూల్ డ్రింక్స్‌లో అధికంగా సుక్రోజ్, ఫ్రక్టోజ్, కార్న్ సిరప్, కార్బోనేటెడ్ వాటర్, కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్స్ వంటి హానికరమైన పదార్థాలు ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల ఊబకాయం, మధుమేహం (టైప్ 2), పోషకాహార లోపం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయి. ఈ పానీయాలు తాగినప్పుడు వెంటనే శక్తి స్థాయిలు ఒక రకమైన చక్కెర, ఇది ఎక్కువగా ప్రాసెస్డ్ ఫుడ్స్, డ్రింక్స్‌లో ఉపయోగిస్తారు. అధిక చక్కెర వినియోగం బరువు పెరగడానికి, శరీరంలో కొవ్వు నిల్వలు పెరిగి ఊబకాయానికి దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచి, టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాన్ని గణనీయంగా పెంచుతుంది. కాలేయం అధిక చక్కెరను ప్రాసెస్ చేయలేనప్పుడు ఫ్యాటీ లివర్ సమస్య కూడా ఉత్పన్నమవుతుంది. కార్బోనేటెడ్ వాటర్ జీర్ణవ్యవస్థను ప్రభావితం చేయగా, ఫాస్ఫోరిక్ యాసిడ్ ఎముకల నుండి కాల్షియంను తగ్గించి, వాటిని బలహీనపరుస్తుంది.

ఎండల్లో ఈ డ్రింక్స్ తాగండి: ఈ నేపథ్యంలో, వేసవిలో శీతల పానీయాలకు బదులుగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తరచుగా మంచినీళ్లు తాగడంతో పాటు, చెరుకు రసం, సబ్జా గింజల వాటర్, కొబ్బరినీళ్లు , మజ్జిగ, నిమ్మరసం వంటి సహజమైన పానీయాలు ఆరోగ్యానికి చాలా మంచివి. మజ్జిగను పలచగా, చల్లని నీటితో కలిపి, కొద్దిగా ఉప్పు వేసుకొని తాగడం డీహైడ్రేషన్ నివారిస్తుంది. నిమ్మరసంలో కూడా తక్కువ ఉప్పు, చక్కెర కలుపుకొని పరిమిత పరిమాణంలో తీసుకోవడం మంచిది. బార్లీ వాటర్ కూడా వేసవిలో డీహైడ్రేషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. మొత్తంగా, వేసవి తాపానికి తాత్కాలిక ఉపశమనం కోసం కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం కంటే, పైన పేర్కొన్న సహజ, ఇంట్లో తయారుచేసిన పానీయాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. నిపుణులు సూచించిన విధంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ఎంతో ముఖ్యం. ఈ సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే.. ఏమైనా సమస్యలున్నా.. సందేహాలున్నా వైద్య నిపుణులను సంప్రదించండి.

## అశ్వగంధ ఆకులు వాడుతున్నారా ఆయుర్వేద
# మూలికపై వచ్చిన కొత్త రూల్స్ గురించి తెలుసా





తాజా అడ్వైజరీ ప్రకారం, హెల్త్ సప్లిమెంట్లు, ఇతర ఆహార ఉత్పత్తులలో కేవలం అశ్వగంధ వేర్లు, వాటి నుంచి తీసిన సారాన్ని మాత్రమే వాడాలి. కొన్ని కంపెనీలు అశ్వగంధ ఆకులను కూడా పొడి రూపంలోనో లేదా ఇతర రూపాల్లోనో వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు, ఇది నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. అశ్వగంధ ఆయుర్వేదంలో దీనికి ఉన్న ప్రత్యేకత గురించి మనందరికీ తెలిసిందే. నేటి ఆధునిక కాలంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి, మంచి నిద్ర కోసం ప్రపంచవ్యాప్తంగా చాలామంది అశ్వగంధ సప్లిమెంట్లను వాడుతున్నారు. అయితే, పెరుగుతున్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కొన్ని కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల అధికారం (ఖీూఖూ×) కీలకమైన హెచ్చరికను జారీ చేసింది. అశ్వగంధ ఉత్పత్తుల తయారీలో ఏ భాగాలను వాడాలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

**ఆకులు ఎందుకు వాడకూడదు:** అశ్వగంధ వేర్లు శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఔషధంగా వాడుకలో ఉన్నాయి. కానీ ఆకులు, కాడలు, పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆకుల్లో ఆల్కలాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి, ఇవి మన జీర్ణవ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా కాలేయంపై విషప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం అశ్వగంధ ఆకుల వాడకంపై నిషేధం విధించింది. కంపెనీలు తమ ఉత్పత్తుల ప్యాకెట్ల మీద ఏ భాగాన్ని వాడారో స్పష్టంగా పేర్కొనాలని ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశించింది. చాలా బ్రాండ్లు కేవలం 'అశ్వగంధ' అని మాత్రమే రాస్తున్నాయని, ఇది వినియోగదారులను అయోమయానికి గురిచేస్తుందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మోతాదు మించితే ముప్పే!:** అశ్వగంధ ఔషధ గుణాలు కలిగిన మూలిక కాబట్టి, దానిని ఆహారంలా ఎంతపడితే అంత తీసుకోకూడదు. సాధారణంగా రోజుకు 300 నుండి 600 మి.గ్రా మోతాదు మాత్రమే సురక్షితమని డైటీషియన్లు సూచిస్తున్నారు. ఒకవేళ 1000 మి.గ్రా కంటే ఎక్కువ మోతాదు తీసుకుంటే వికారం, డయేరియా వంటి జీర్ణకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మరీ ముఖ్యంగా థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మరియు ఇతర మందులు వాడుతున్న వారు అశ్వగంధను వైద్యుల సలహా లేకుండా అస్సలు వాడకూడదు. మీరు ఏదైనా అశ్వగంధ సప్లిమెంట్‌ను కొనేటప్పుడు అది వేర్లతో తయారైందా లేదా అనేది ఖచ్చితంగా గమనించండి. ఏ ఆరోగ్య ప్రయోజనం కోసమైనా దీనిని 8 నుండి 12 వారాల కంటే ఎక్కువ కాలం వాడకూడదు. సరైన జాగ్రత్తలు పాటించి ప్రకృతి అందించిన ఈ మూలికతో ఆరోగ్యాన్ని పదిలపరుచుకోండి.

## బాలింతలకు వెంటనే పాలు పట్టాలంటే ఈ
# నెరడు కూర పర్ఫెక్ట్ జన్మలో మర్చిపోలేని రుచితో




బాలింతలకు ఈ కూర ఓ వరం: డెలివరీ తర్వాత బాలింతలు ఈ మటన్ నెరడుకూర తింటే వెంటనే పాలు పడతాయి. ఇంకా వారిలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తాయి. ఇంకా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. మరి, ఇంకెందుకు లేట్ దీనిని ఎలా చేయాలో ఇక్కడ చూద్దాం. మటన్ నెరడుకూరకు కావాల్సిన పదార్థాలు : అరకిలో మటన్ నెరడు , రెండు ఉల్లిపాయలు, రెండు టమోటాలు, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, మూడు పచ్చిమిర్చి , ఒక టేబుల్ స్పూన్ కారం , అర టేబుల్ స్పూన్ పసుపు , రుచికి సరిపడా ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ గరం మసాలా, మూడు టేబుల్ స్పూన్స్ నూనె , నాలుగు కరివేపాకు, కొత్తిమీరను తీసుకోవాలి. మటన్ నెరడుకూరకు కావాల్సిన పదార్థాలు : అరకిలో మటన్ నెరడు , రెండు ఉల్లిపాయలు, రెండు టమోటాలు, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, మూడు పచ్చిమిర్చి , ఒక టేబుల్ స్పూన్ కారం , అర టేబుల్ స్పూన్ పసుపు , రుచికి సరిపడా ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ గరం మసాలా, మూడు టేబుల్ స్పూన్స్ నూనె , నాలుగు కరివేపాకు, కొత్తిమీరను తీసుకోవాలి. ముందుగా మటన్ నెరడును ఇలా ఉడికించాలి: కుక్కర్ తీసుకుని మటన్ నెరడు, అర టేబుల్ స్పూన్ పసుపు, ఉప్పు, ఒక గ్లాస్ నీళ్లు వేసి 5 విజిల్స్ వచ్చే వరకు స్టవ్ మీదే బాగా ఉడికించాలి. ఇలా చేస్తే తినడానికి కూడా రుచిగా ఉంటుంది. దీనిని ఎక్కువగా పాత రోజుల్లో బాగా చేసుకుని తినేవాళ్ళు. మీరు కూడా ఈ ఆదివారం తినండి. ముందుగా మటన్ నెరడును ఇలా ఉడికించాలి: కుక్కర్ తీసుకుని మటన్ నెరడు, అర టేబుల్ స్పూన్ పసుపు, ఉప్పు, ఒక గ్లాస్ నీళ్లు వేసి 5 విజిల్స్ వచ్చే వరకు స్టవ్ మీదే బాగా ఉడికించాలి. ఇలా చేస్తే తినడానికి కూడా రుచిగా ఉంటుంది. దీనిని ఎక్కువగా పాత రోజుల్లో బాగా చేసుకుని తినేవాళ్ళు. మీరు కూడా ఈ ఆదివారం తినండి. మసాలాలు వేసి ఈ విధంగా ఉడికించాలి: ఒక పాన్ తీసుకుని దానిలో ఆయిల్ వేసి, కరివేపాకు, నాలుగు పచ్చిమిర్చి, కట్ చేసిన ఉల్లిపాయలు గోల్డ్ రంగులోకి మారే వరకు వాటిని వేయించాలి. అలాగే, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు టమోటాల , ఒక టేబుల్ స్పూన్ కారం, ఉప్పు వేసి బాగా కలపాలి. మసాలాలు వేసి ఈ విధంగా ఉడికించాలి: ఒక పాన్ తీసుకుని దానిలో ఆయిల్ వేసి, కరివేపాకు, నాలుగు పచ్చిమిర్చి, కట్ చేసిన ఉల్లిపాయలు గోల్డ్ రంగులోకి మారే వరకు వాటిని వేయించాలి. అలాగే, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు టమోటాల , ఒక టేబుల్ స్పూన్ కారం, ఉప్పు వేసి బాగా కలపాలి. బాలింతలకు ఈ కూర ఓ వరం: డెలివరీ తర్వాత బాలింతలు ఈ మటన్ నెరడుకూర తింటే వెంటనే పాలు పడతాయి. ఇంకా వారిలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తాయి. ఇంకా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. అంతే, గ్యాస్, ఎసిడిటీ కూడా సమస్యలు రాకుండా ఉంటాయి. ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుంది. బాలింతలకు ఈ కూర ఓ వరం: డెలివరీ తర్వాత బాలింతలు ఈ మటన్ నెరడుకూర తింటే వెంటనే పాలు పడతాయి. ఇంకా వారిలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తాయి. ఇంకా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.) కానీ, బాలింతలు ఈ కూరను తినేటప్పుడు వైద్యున్ని సంప్రదించి తినాలి. ఎందుకంటే, ఇది తిన్న తర్వాత కొందరికి పడదు. కాబట్టి, తినే టప్పుడు జాగ్రత్త. ఇక తినే వాళ్లు వారంలో ఒకసారి తింటే సరిపోతుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.)